నేరాలు చేసే వారికి శిక్ష తప్పదు

ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

మహబూబాబాద్, మార్చి 15: నేరాలు చేసే వారికి శిక్ష తప్పదని మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ.. జిల్లాలో గిరిజనులు, నిరక్షరాస్యులు ఎక్కువగా ఉండడంతో ఇక్కడ నేరాల శాతం కూడా అత్యధికంగా ఉందన్నారు. సమాజంలో శాంతి భద్రతలు నెలకొల్పడంతోపాటు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షిస్తామన్నారు. చిన్నారులు, మహిళలను వేధించే ఆకతాయిల ఆటకట్టించేందుకు ప్రత్యేకంగా షీ టీం బృందాలను ఏర్పాటు చేశామన్నారు. నేరాలు చేసిన వారికి శిక్ష పడేలా పోలీసులు తమ వంతు కృషి చేస్తేనే నిందితులకు కోర్టులు శిక్షలు విధిస్తాయన్నారు. గంజాయి మోజులో పడి యువత చెడు మార్గాల్లో పయనిస్తున్నదని, వారిని సరైన మార్గంలో పెట్టేందుకు పోలీసులు కృషి చేస్తున్నట్లు తెలిపారు. యువత కేసుల్లో ఇరుక్కుంటే భవిష్యత్ అంధకారం అవుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్నతనం నుంచే మంచి నడవడికను అలవాటు చేయాలన్నారు. మత్తు పదార్థాల నిషేధంపై ప్రతి వారం జిల్లా వ్యాప్తంగా పోలీసులు స్పెషల్‌డ్రైవ్‌లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది జనవరి నుంచి కేవలం 2 నెలల 14 రోజుల్లోనే 13 కేసుల్లో 35 మందికి శిక్ష పడేలా పోలీసులు విచారణ పూర్తి చేసి కోర్టుకు సరైన సాక్ష్యాలను సమర్పించినట్లు తెలిపారు. ఈ ఏడాది జనవరి నుంచి 14వ తేదీ వరకు మూడు ఎన్డీపీస్ కేసుల్లో 8 మందికి శిక్షలు విధించినట్లు చెప్పారు. అందులో రెండు కేసుల్లోని నలుగురు నిందితులకు పదేళ్లు జైలు, ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున జరిమానాను విధించారని అన్నారు. మరో కేసులో ఏ1 నుంచి ఏ4 వరకు నిందితులకు ఏకంగా 20ఏళ్ల జైలు శిక్షను విధించి, సంఘ విద్రోహ చర్యలకు పాల్పడకుండా కోర్టు చర్యలు తీసుకునేందుకు పోలీసులు అన్ని రకాల ఆధారాలు, సాక్ష్యాలను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. మైనర్లపై అఘాయత్యాలకు పాల్పడిన రెండు కేసుల్లోని నిందితులకు జరిమానాలతోపాటు ఓ నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్షను మహబూబాబాద్ జిల్లా కోర్టు విధించినట్లు వెల్లడించారు.

వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలి

తొర్రూరు, మార్చి 15: వినియోగదారులు తమ హక్కులపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం సంచాలకుడు సుధాకర్ అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల కామర్స్ విభాగం, కళాశాల వినియోగదారుల క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ వినియోగదారుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వినియోగదారులు వస్తువుల కొనుగోలు విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. మోసానికి గురికావొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బొలగాని రాములు, అధ్యాపకులు రావుల సునీల్, ఎస్ రాధిక, కళాశాల వైస్ ప్రిన్సిపల్ బానోత్ రెడ్డి, కళాశాల ఐక్యఏసీ కో ఆర్డినేటర్ డాక్టర్ వెంకటరమణ, కళాశాల అకాడమీ కో ఆర్డినేటర్ డీ సునీత, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రోహిణి, యేల్ది రమేశ్, డాక్టర్ అంజుం ఆరా పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సుధాకర్

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మలిపెడ బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **బానోతు జాన్సీ**, S/o : **బాలు, వయస్సు** : 29 సం॥లు, **వృత్తి** : గృహిణి, **నివాసం** : గిరిపురం, మరిపెడ మండలం, మహబూబాబాద్ జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి :

గ్రామ పంచాయితి గిరిపురం, మండలం మండల పరిషత్తు మరిపెడ, జిల్లా మరియు జిల్లా పరిషత్తు మహబూబాబాద్, జిల్లా రిజిష్ట్రారు వరంగల్, సబ్ రిజిష్ట్రారు మహబూబాబాద్ వారి పరిధిలో గల గిరిపురం రెవిన్యూ గ్రామములోని సర్వే నెం. 223/6 మింజుమలే ఖాళీ స్థల విస్తీర్ణం 490.00 చ॥గ॥లు సమము 409.70 చ॥మీ॥లు ఇందులో ఎలాంటి కట్టడములు నిర్మాణములు లేవు. ఏ వార్డు బ్లాక్‌నకు చెందినది కాదు. **డాక్యుమెంట్ నెం. 6197/2020** గల ఆస్తికి హద్దులు : **తూర్పు** : చిందా రామాకృష్ణరాజు స్థలం, **పడమర** : బానోతు మంగీలాల్, **ఉత్తరం** : ఊకల్ రోడ్డు, **దక్షిణం** : బానోతు సీతారాం స్థల

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

యాదవ సంఘం మండల అధ్యక్షుడిగా హరిప్రసాద్

కురవి, మార్చి 15 : తెలంగాణ యాదవ మహాసభ కురవి మండల నూతన అధ్యక్షుడిగా జంగిలి హరిప్రసాద్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా అధ్యక్షుడు సూత్రపు రాజు తెలిపారు. శుక్రవారం కురవి మండల కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ యాదవ మహాసభ జిల్లా కార్యదర్శి బాబురావు, టీవైఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రాకేశ్, జిల్లా సహాయ కార్యదర్శి పడాల మల్లయ్య, మానుకోట పట్టణ అధ్యక్షుడు వేణు, పట్టణ ప్రధాన కార్యదర్శి రవి, మండల ప్రధాన కార్యదర్శి లింగయ్య, ఉపేందర్, ఉపాధ్యక్షుడు లింగన్న, కోశాధికారి భద్రయ్య, కార్యదర్శిగా గజ్జి భిక్షం, ప్రచార కార్యదర్శి వీరన్న, సురేశ్, ఉపేందర్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WATER PROOFING
★మీ బిల్డింగ్‌లోని బాత్‌రూమ్స్ మరియు స్లాబ్, సైడ్ గోడ, రూఫ్, ఓపెన్ టెర్రస్ వర్ష కాలపు లీకేజీలను అత్యాధునిక కెమికల్స్, ఇంజక్షన్ గ్రౌట్ టెక్నాలజీల ద్వారా 100% గ్యారంటితో చేయబడును. సెల్: 7032375423.
NTW-00

WANTED HOSPITAL STAFF
★GNM నర్సులు, మెడికల్ షాప్ సేల్స్‌మెన్స్ మరియు Lab-టెక్నిషియన్స్ అనుభవం గల వారు కావలెను. సంప్ర: గార్డియన్ హాస్పిటల్, ములుగు 'X' రోడ్, వరంగల్. 12 to 2PM.
NTW-0362

ఆదిత్య శ్రీ రియాల్టర్స్ & డెవలపర్స్

★మీకు సంబంధించిన ఖాళీ స్థలాలను గానీ, ఇళ్ళ స్థలాలను గానీ, వ్యవసాయ స్థలాలను గానీ, మాకు డెవలప్‌మెంట్ ఇవ్వండి మీరు ఆశించినంత పొందండి. సంప్ర: 9394326111, 7981174745.
NTW-323025

CHANGE OF NAME
★I, **PRASHANTH BODDU** (Old Name), R/o. H.No. 2-10-648, Teacher's Colony, Phase-1, Waddepally, Hanamkonda Dist., T.S., have changed my name as **BODDU PRASHANT KUMAR** (New name).
NTW-00

HMDA & RERA PLOTS
★3-5 సంవత్సరాలలో Future City బీబీనగర్‌లో 200 ఎ॥ AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA & RERA ప్లాట్లు 60% లోన్‌తో గేటెడ్ కమ్యూనిటీలో కలవు: 8109994456.
NT-320386

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

- హామీల అమలు కోసం పోరాడే సత్తా ఆ పార్టీకే ఉన్నది..
- ఎంపీగా రెండోసారి కవితను గెలిపించుకుందాం..
- బయ్యారంలో ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్సీ, ఇల్లెందు నియోజకవర్గ ఇన్‌చార్జి రవీందర్‌రావు
- కాంగ్రెస్‌వి 420 హామీలు : ఎంపీ కవిత

ప్రజల గుండెల్లో బీఆర్ఎస్‌ది సుస్థిర స్థానం

బయ్యారం: సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ కవిత, వేదికపై ఎమ్మెల్సీ రవీందర్‌రావు, నాయకులు

బయ్యారం, మార్చి 15 : ప్రజల గుండెల్లో బీఆర్ఎస్ పార్టీది సుస్థిర స్థానమని ఎమ్మెల్సీ, పార్లమెంట్ ఎన్నికల ఇల్లెందు నియోజకవర్గ ఇన్‌చార్జి తక్కళ్లపల్లి రవీందర్‌రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కోదండ రామస్వామి కల్యాణ మండపంలో మండల అధ్యక్షుడు తాత గణేశ్ అధ్యక్షతన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాల అభివృద్ధి జరిగిందన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా కేసీఆర్ ప్రభుత్వం రైతుబంధు ఆపలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఇప్పటివరకు రైతుబంధు పూర్తిస్థాయిలో అందించలేదని అన్నారు. ఇప్పటికే సాగు, తాగు నీరు లేక, విద్యుత్ కోతలతో జనం ఇబ్బందిపడుతున్నట్లు తెలిపారు. ఆరు గ్యారెంటీల అమలు కోసం కాంగ్రెస్‌పై పోరాడే సత్తా కేవలం బీఆర్ఎస్ పార్టీకి మాత్రమే ఉందన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కవిత గెలుపు కోసం ప్రతి కార్యకర్త కష్టపడాలన్నారు. మాజీ ఎమ్మెల్యే హరిప్రియానాయక్ మాట్లాడుతూ.. కేవలం మూడు నెలల్లోనే కాంగ్రెస్‌పై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందన్నారు. బీఆర్ఎస్‌కు గ్రామాల్లో బలమైన క్యాడర్ ఉందని, ప్రతి కార్యకర్త సైనికుడిలా మారాల్సిన సమయం వచ్చిందని తెలిపారు. ఎంపీ కవితను మరోమారు గెలిపించాలని కోరారు.

కాంగ్రెస్‌వి 420 హామీలు : ఎంపీ కవిత

కాంగ్రెస్ పార్టీ ప్రజలకు మాయ మాటలు చెప్పి, 420 హామీలతో గద్దెనెక్కిందని ఎంపీ, బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి మాలోత్ కవిత అన్నారు. ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లోనే అన్ని హామీలను అమలు చేస్తామని చెప్పి ప్రజలను మెసం చేసిందన్నారు. డిసెంబర్ 9 వరకు ఆగండి.. పింఛన్, రైతుబంధు పెంచి ఇస్తాం. రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని ప్రగల్భాలు పలికిన సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతునవుతానని, ప్రజలు మరోమారు ఆశీర్వదించాలని కోరారు. కాంగ్రెస్‌కు ఓటు వేయకుంటే తెలంగాణను మళ్లీ ఆంధ్రాలో కలుపుతామన్న కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్‌కు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ బిందు, మండల అధ్యక్షుడు, వైస్ ఎంపీపీ తాత గణేశ్, పీఏసీఎస్సీ వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షుడు బానోత్ మురళీకృష్ణ, ఆత్మ కమిటీ జిల్లా మెంబర్ శ్రీను, యూత్ అధ్యక్షుడు బానోత్ లక్ష్మణ్‌నాయక్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

కేసముద్రం: వెంకటగిరి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు సత్యనారాయణరావు అన్న మాదారపు వీరేశ్వర్‌రావు అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన కుటుంబ సభ్యులను మహబూబాబాద్ ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు శుక్రవారం పరామర్శించారు. జడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ మర్రి రంగారావు, మార్కెట్ మాజీ చైర్మన్ మర్రి నారాయణరావు, నాయకులు రవికుమార్, బీ శ్రీనివాస్, కే శ్రీనివాస్, రమేశ్, వెంకటేశ్వర్లు, ప్రభాకర్ ఉన్నారు.

బయ్యారం: సమావేశానికి హాజరైన బీఆర్ఎస్ శ్రేణులు

కాంగ్రెస్ హామీలను నమ్మొద్దు: ఎంపీ

గార్ల, మార్చి 15 : కాంగ్రెస్ హామీలను ప్రజలు నమ్మొద్దని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, ఎంపీ మాలోత్ కవిత అన్నారు. శుక్రవారం గార్ల మండల కేంద్రంలోని వర్తక సంఘ భవనంలో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించగా, ఆమె పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటూ కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. మీ ఇంటి ఆడబిడ్డగా దీవించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీ రవీందర్‌రావు, మాజీ ఎమ్మెల్యే హరిప్రియా నాయక్, జడ్పీచైర్‌పర్సన్ బిందు, ఎంపీటీసీ రమేశ్, మండల అధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్, కోఆప్షన్ ఖదీర్‌బాబా, నాయకులు రాధాకృష్ణ, గణేశ్, మురళి, లింగయ్య పాల్గొన్నారు.

గ్యారెంటీల కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం : మాజీ ఎమ్మెల్యే

దంతాలపల్లి, మార్చి 15: కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎంపీగా గెలుపొంది ఎక్కడో ఢిల్లీలో ఉండకుండా, నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తున్న కవితను మరోమారు ఆశీర్వదించాలని కోరారు. మోసపూరిత హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి పార్లమెంట్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పి, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవితను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపీపీ వొలాద్రి మల్లారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ధర్మారపు వేణు, నాయకులు వొలాద్రి మల్లారెడ్డి, కిశోర్‌కుమార్, మధుకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, కృష్ణారెడ్డి, యాకన్న, చిల్లా రామకృష్ణ, సోమేశ్వర్, వెంకన్న, నాగయ్య, సురేశ్, రమణారెడ్డి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రెడ్యానాయక్

వినియోగదారుల చట్టాన్ని వినియోగించుకోవాలి

అదనపు కలెక్టర్ డేవిడ్

మహబూబాబాద్, మార్చి 15: ప్రతి ఒక్కరూ వినియోగదారుల చట్టాన్ని వినియోగించుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ ఎం డేవిడ్ అన్నారు. ప్రపంచ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ అధికారులతో సమావేశం నిర్వహించారు. వినియోగదారుల కోసం రూపొందించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వినియోగదారుల చట్టం ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయని, నష్ట పరిహారం ఇప్పించబడుతుందని ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రతి వస్తువు నాణ్యమైనదా...కాదా..? అని ప్రశ్నించే తత్వాన్ని ప్రజలు అలవాటు చేసుకోవాలని వివరించారు. కార్యక్రమంలో జిల్లా ఫౌరసరఫరాల శాఖ మేనేజర్ కృష్ణవేణి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అభిమన్యుడు, హార్టికల్చర్ అధికారి మరియన్న, లీగల్ మెట్రాలజీ అధికారి విజయ్‌కుమార్, డీసీఐసీ ఇన్‌చార్జి వింజమూరి సుధాకర్, చైర్మన్ జాన్, జనరల్ సెక్రటరీ మైసా శ్రీనివాస్, మహబూబాబాద్ వినియోగదారుల సంక్షేమ సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఎన్నిక

నెల్లికుదురు, మార్చి 15 : మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలను ఎన్నుకున్నట్లు ఎంపీడీవో బాలరాజు తెలిపారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాలల అభివృద్ధి కోసం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఎన్నుకున్నట్లు చెప్పారు. మండలంలో 53 పాఠశాలల్లో ఈ కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల హెచ్ఎంలు, మహిళా సమైక్య సభ్యులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్

వారాంతపు సంతను ప్రారంభించిన ఎమ్మెల్యే

దంతాలపల్లి, మార్చి 15: మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన వారాంతపు సంతను శుక్రవారం డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రాంచంద్రూనాయక్ ప్రారంభించి మాట్లాడారు. సంత ఏర్పాటుతో చిరు వ్యాపారస్తులు, రైతులకు మేలు జరుగుతుందన్నారు. కల్యాణలక్ష్మి పథకం ద్వారా 12 మంది లబ్ధిదారులకు వచ్చిన చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ జడ్పీ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపీపీ వొలాద్రి మల్లారెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో వివేక్‌రాం, ఎంపీవో అప్సార్‌పాషా పాల్గొన్నారు.

నిబంధనలు సవరించాలి

మహబూబాబాద్ రూరల్, మార్చి 15 : అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల నిబంధనలను వెంటనే సవరించాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు చుంచు శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. పాఠశాల అభివృద్ధి, పర్యవేక్షణ నిధుల వినియోగం వంటి పనుల కోసం గతంలో ఉన్న పాఠశాల యాజమాన్య కమిటీల స్థానంలో విద్యాశాఖ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను రాత్రికిరాత్రే ఏర్పాటు చేసిందన్నారు. గ్రామ సమైక్య మహిళా సంఘం అధ్యక్షురాలు చైర్మన్‌గా, ప్రధానోపాధ్యాయులు కన్వీనర్లుగా, స్వయం సహాయక సంఘం సభ్యులు, విద్యార్థుల తల్లులను సభ్యులుగా నియమిస్తూ మార్గదర్శకాలు జారీ చేసిందన్నారు. ఒక్క రోజులోనే చైర్మన్, కన్వీనర్ పేరు మీద బ్యాంకు ఖాతా తెరిచి వివరాలను విద్యాశాఖ అధికారులకు అందజేయాలని ఆదేశించడం సరికాదన్నారు. వాటిని సవరించాలన్నారు.

జామాయిల్ తోటకు నిప్పు

ఇనుగుర్తి, మార్చి15 : గుర్తుతెలియని వ్యక్తులు మండలంలోని చీన్యాతండా పరిధిలోని జామాయిల్ తోటకు శుక్రవారం నిప్పు పెట్టారు. విషయం తెలుసుకున్న అటవీ సెక్షన్ ఆఫీసర్ శ్రీనివాసరావు వెంటనే మొక్కల పర్యవేక్షకులు సమ్మయ్య, నరేశ్, భిక్షం మంటలను ఆర్పి అదుపులోకి తీసుకొచ్చారు. బాధ్యులను గుర్తించి చర్యలు తీసుకుంటామన్నారు.

ప్రతి వాడకు సీసీ రోడ్లు

పెద్దవంగర, మార్చి15 : ప్రతి వాడకు గ్రామాల్లో అంతర్గత సీసీ రోడ్లు నిర్మించనున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేశ్ అన్నారు. శుక్రవారం మండలంలోని పోచారం గ్రామంలో రూ.12లక్షల ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్ల నిర్మాణ పనులను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మురళి, వేణు, వెంకన్న, సీతారాం, యాకయ్య, ఎల్లయ్య పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్‌కు రాష్ట్రస్థాయి అవార్డు

అవార్డు అందుకున్న అంగన్‌వాడీ స్వరూప

పెద్దవంగర, మార్చి15 : మండలంలోని గంట్లకుంట గ్రామానికి చెందిన అంగన్‌వాడీ సెంటర్-1కు చెందిన పసుల స్వరూప గురువారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో రాష్ట్ర స్థాయి ఉమెన్స్ అచీవర్స్ అవార్డును అందుకున్నారు. మంత్రి సీతక్క అవార్డు అందజేయగా స్వరూపను ఐసీడీఎస్ సిబ్బంది అభినందించారు.

డాక్టర్ సాబ్ నా రాజకీయ గురువు

ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్

పెద్దవంగర, మార్చి15 : నెమరుగొమ్ముల కుటుంబం, డాక్టర్ సాబ్ తన రాజకీయ గురువులని.. వారి ఆశీర్వాదంతోనే ఉన్నతమైన స్థానంలో ఉన్నానని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ కన్నీటిపర్యంతమయ్యారు. శుక్రవారం మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామంలో డాక్టర్ సుధాకర్‌రావు ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. డాక్టర్ సుధాకర్‌రావు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రజలకు వైద్య సేవలు అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రవీణ్‌రావు, శ్రీనివాస్, మల్లికార్జునాచారి, వెంకన్న పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్

కుష్టు రహిత మండలంగా తీర్చిదిద్దుతాం..

దంతాలపల్లి: ఇంటింటి సర్వేను పరిశీలిస్తున్న డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ వనాకర్‌రెడ్డి

కురవి, మార్చి 15 : కలిసికట్టుగా కృషి చేసి కుష్టు రహిత మండలంగా తీర్చిదిద్దుతామని డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ ఎల్లయ్య అన్నారు. కురవి మండల కేంద్రంలో నిర్వహించిన సర్వేలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ నెల 14 నుంచి పది రోజులపాటు చర్మవ్యాధుల గుర్తింపు సర్వే ఉంటుందన్నారు. ఈ సర్వేలో ఏఎన్ఎం నసీమా, ఆశ విజయ, జ్యోతి, కుమారి, వినోద పాల్గొన్నారు.

దంతాలపల్లిలో ఇంటింటి సర్వే పరిశీలన

దంతాలపల్లి : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో కుష్టువ్యాధిగ్రస్తులను గుర్తించేందుకు చేపట్టిన ఇంటింటి సర్వేను శుక్రవారం డిప్యూటి పారామెడికల్ అధికారి వనాకర్‌రెడ్డి పరిశీలించారు. సందర్భంగా ఆయ న మాట్లాడుతూ.. కుష్టు వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తిస్తే అంగవైకల్యం రాకుండా కాపాడవచ్చన్నారు. కార్యక్రమంలో విజయ్‌కుమార్, కృష్ణ పాల్గొన్నారు.

రికార్డు స్థాయిలో పసుపు ధర

క్వింటాల్‌కు రూ.14,122

కేసముద్రం, మార్చి 15: మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో శుక్రవారం పసుపు ధర రికార్డు స్థాయిలో పలికింది. మార్కెట్‌కు ఏడుగురు రైతులు పసుపు విక్రయానికి తీసుకరాగా, గరిష్ఠంగా క్వింటాల్‌కు రూ.14,122 పలికింది. ఈ ఏడాది ఇదే అత్యధిక ధర. సాగు విస్తీర్ణం పూర్తిగా పడిపోవడం కారణంగానే ధర పెరుగుతున్నదని వ్యాపారులు తెలిపారు.

బాలల అక్రమ రవాణాను అరికట్టాలి

బయ్యారం, మార్చి 15 : బాలల అక్రమ రవాణాను అరికట్టాలని ఎంపీడీవో శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతువేదికలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో ఏర్పాటు చేసిన నిఘా కమిటీలు బాల్యవివాహాల నిర్మూలన, బాలలు, మహిళల అక్రమ రవాణా నిర్మూలనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీడీపీవో విజయలక్ష్మి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు జ్యోతి, ఎస్‌కే సర్దార్, సంస్థ ఫీల్డ్ కో ఆర్డినేటర్లు సమరం, నిర్మల, శిరీష పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

తొర్రూరు, మార్చి 15: పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పరచుకుని కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ప్రధానోపాధ్యాయుడు బీ వెంకటేశ్వర్‌రావు సూచించారు. శుక్రవారం మండలంలోని హరిపిరాల జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హెచ్ఎం బీవీ రావు, ఉపాధ్యాయులు రవి, సుధాకరాచారి, మధుకర్, రాజేశ్వర్, కుమార్, సంపత్‌కుమార్, శంకర్, చంద్రప్రకాశ్, సంపత్, మహేందర్, శ్రీనివాసులు, నిమ్మల రవి, విజయలక్ష్మి, సతీశ్ త